రంజాన్ వేళలు
ఇఫ్తార్ : గురువారం సా: 6.33 గం.
సహర్ : శుక్రవారం ఉ: 4:57 గం.

భూసేకరణ వేగవంతం చేయండి

● కలెక్టర్ మను చౌదరి


అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట అగ్రికల్చర్, మార్చి 20 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రైల్వేలైన్ భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ మను చౌదరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రైల్వేప్రాజెక్టు ముఖ్య అధికారులు, రెవెన్యూ అధికారులు, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు చేపట్టనున్న రైల్వేలైన్‌లో భాగంగా సిద్దిపేట వరకు పనులు పూర్తి చేశామని అధికారులు వివరించారు. చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ వివరాలను వారు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రైల్వేలైన్ మాత్రమే కాకుండా పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్డు భూసేకరణ సైతం పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణను వేగంగా పూర్తి చేసి రైల్వే అధికారులకు అప్పగించాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో సదానందం, రైల్వే ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అమిత్ అగర్వాల్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సంతోష్‌కుమార్, ఇతర అధికారులు, ఆయా మండల తహసీల్దార్లు పాల్గొన్నారు.

రిక్రియేషన్ క్లబ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

జిల్లా అధికారుల క్రియేషన్ క్లబ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ మనుచౌదరి ఆర్అండ్ బీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్ మధ్యలో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఎకరం స్థలంలో జిల్లా అధికారుల రిక్రియేషన్ క్లబ్ నిర్మాణానికి, అలాగే చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆర్అండ్‌బీ డీఈ వెంకటేష్‌ను ఆదేశించారు.

సిద్దిపేటలో రజాకార్ చిత్రబృందం సందడి

● ఇది మన చరిత్ర, మన పూర్వీకుల చరిత్ర
● చిత్ర దర్శకుడు యాటా సత్యనారాయణ

7 లో


సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో నేలవాలిన వరి
సిద్దిపేటలో కూలిన ఇంటి పైకప్పు
విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో సిబ్బంది
దర్గపల్లిలో నేలరాలిన మామిడికాయలను పరిశీలిస్తున్న అధికారులు

వడగండ్లు.. కడగండ్లు

● అకాల వర్షంతో అపార నష్టం
● 2,800 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
● ఇప్పటి వరకు 1,794 మంది రైతుల వివరాల సేకరణ
● 50కి పైగానే కూలిన ఇళ్లు
● విద్యుత్‌శాఖకూ తప్పని ఆర్థిక భారం
● పరిహారం కోసం బాధితుల ఎదురుచూపు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, మార్చి 20 : వడగళ్ల వర్షం.. కడగండ్లను మిగిల్చింది. మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కురిసిన అకాలవర్షానికి సిద్దిపేట జిల్లాలో అపార నష్టం వాటిల్లింది. బలమైన గాలులకు భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి. కొన్ని చోట్ల ఇళ్లపై, విద్యుత్ తీగలపై పడ్డాయి. పలుచోట్ల ఇళ్లు కూలిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. విద్యుత్ తీగలు తెగిపడడం, స్తంభాలు విరగడంతో గంటల తరబడిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బుధవారం పంట నష్టంపై వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యుత్ పునరుద్ధరణపై దృష్టి పెట్టారు. అలాగే కూలిన ఇళ్లపై వివరాలు సేకరించారు.


నష్టం అంచనాల్లో అధికారులు

జిల్లాలోని సిద్దిపేటఅర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూరు, చిన్నకోడూరు, దుబ్బాక, రాయపోల్, గజ్వేల్, బెజ్జంకి, కోహెడ, మిరుదొడ్డి, భూంపల్లి మండలాల్లో మంగళవారం కురిసిన వడగళ్ల వానకు తీవ్ర నష్టం వాటిల్లింది. 2,800 ఎకరాల్లో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఇప్పటివరకు 1794 మంది రైతుల వివరాలను సేకరించారు. జిల్లాలో 90కి పైగా విద్యుత్ స్తంభాలు విరిగినట్లు ఆ శాఖ అధికారులు గుర్తించారు. అదే విధంగా విద్యుత్ తీగలు సైతం తెగడంతో నష్టాన్ని అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. ముందుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేస్తున్నారు. ఇక ఈదురుగాలులకు, వడగళ్ల తాకిడికి దాదాపు 50కి పైగానే ఇళ్లు కూలినట్లు తెలుస్తున్నది. శిథిలావస్థకు చేరిన ఇళ్లతోపాటు నివాసయోగ్యమైన ఇళ్లు కూడా ఉన్నాయి. సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పుర, బారా ఇమామ్ ఏరియాల్లో అధిక నష్టం సంభవించింది. తమకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

సాగుచేసిన రైతుల, దెబ్బతిన్న పంటల వివరాలు

పంట	రైతులు	నష్టం ఎకరాల్లో
వరి	405	600
మొక్కజొన్న	765	1405
పొద్దు తిరుగుడు	65	98
కూరగాయలు	353	289
మామిడి	206	414
మొత్తం	1,794	2,806


తడిసిన మొక్కజొన్నలను ఆరబోస్తున్న రైతులు


కోహెడ మండలం గుండారెడ్డిపల్లిలో నేలరాలిన ధాన్యం


కొండెంగలకుంటలో పిడుగుపాటుకు మృతి చెందిన పాడిగేదె

పిడుగుపాటుకు పాడి గేదె మృతి

చిన్నకోడూరు మండలం మైలారం గ్రామ పంచాయతీ పరిధిలోని కొండెంగలకుంటలో మంగళవారం రాత్రి పిడుగుపాటుకు పాడిగేదె మృతిచెందింది. గ్రామానికి చెందిన రైతు సందబోయిన ఓజయ్య రోజుమాదిరిగానే మంగళవారం సాయంత్రం గేదెను బావి వద్ద కట్టేసి ఇంటికి వచ్చాడు. బుధవారం తెల్లవారుజామున వెళ్లి చూడగా గేదె పిడుగుపాటుకు మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

ఆందోళనలో అన్నదాతలు

సిద్దిపేటఅగ్రికల్చర్/కోహెడ/చిన్నకోడూరు: యేటా మార్చి చివర్లో, లేదంటే ఏప్రిల్‌లో అకాల వర్షాలు రైతులకు నష్టం చేస్తున్నాయి. జిల్లాలో ఈ సారి 3.38 లక్షల ఎకరాల్లో వరి సాగుచేశారు. పంట పొట్టదశకులో ఉండగా వడగళ్లు రైతులకు కంటిమీదకునుకు లేకుండా చేస్తున్నాయి. మార్కెట్‌యార్డులో ఉన్న పొద్దుతిరుగుడు గింజలు తడిసిముద్దయ్యాయి. ఈదురుగాలులకు మామిడికాయలు నేలరాలాయి. కూరగాయల పంటలూ దెబ్బతిన్నాయి. చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌కు చెందిన ఆడేపు దత్తాద్రి రూ.3లక్షలు పెట్టుబడి పెట్టి ఎకరంలో బీర, మరో ఎకరంలో కాకర సాగుచేశాడు. నిన్న కురిసిన ఈదురుగాలులు, వడగళ్లకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన వాపోయాడు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.


చిన్నకోడూరులో ధ్వంసమైన కూరగాయల పందిరి

తెలంగాణలో అన్ని స్థానాలను గెల్చుకుంటాం

● కేసీఆర్ తరహాలోనే రేవంత్‌రెడ్డి పాలన
● బీఆర్ఎస్, కాంగ్రెస్ బొమ్మాబొరుసులు
● 400 సీట్లతో మోదీ హ్యాట్రిక్ పీఎం అవడం ఖాయం
● బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు


సిద్దిపేటలో మాట్లాడుతున్న బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు

సిద్దిపేట క్రైం/గజ్వేల్ మార్చి 20 : తెలంగాణలో అన్ని పార్లమెంట్ స్థానాలను గెల్చుకుంటామని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో, గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన గజ్వేల్ అసెంబ్లీ బీజేపీ బూత్ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేటకు రైలు తీసుకొచ్చిన ఘనత బీజేపీదేనన్నారు. రామమందిర నిర్మాణం బీజేపీతోనే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. దేశానికి శ్రీరామరక్ష బీజేపీ, నరేంద్రమోదీనే అని స్పష్టం చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఈసారి లక్ష ఓట్ల మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మెదక్ ఎంపీగా పదేళ్ల పాటు ఉన్న వ్యక్తి ఏ రోజైనా తెలంగాణ కోసం మాట్లాడారా? అని ప్రశ్నించారు. 1999 తర్వాత మెదక్ పార్లమెంట్ పై జెండా ఎగురవేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

రేవంత్ నీ గేట్లు బద్దలవకుండా చూసుకో..

నిన్నటి దాకా ముఖ్యమంత్రిని అని, ఈ రోజు నుంచి పార్టీ అధ్యక్షుడినని, గేట్లు తెరిచానని.. ఇక బీఆర్ఎస్ ఖతం అంటున్న రేవంత్‌రెడ్డి మొదట తన గేట్లు బద్దలవకుండా చూసుకోవాలని రఘునందన్‌రావు హితవు పలికారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరిగానే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక నాణే నికి రెండు వైపులా ఉండే బొమ్మాబొరుసులు అని ఆరోపించారు. ఖమ్మం, నల్గొండ, కరీంనగర్ వాళ్ల గేట్లు బద్దలు కొట్టుకుని పోకుండా చూసుకోవాలని సూచించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తానని, రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఉండొద్దని గతంలో కేసీఆర్ చూశారని, ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉండి కూడా అభివృద్ధి పనులకు ఆయన కొబ్బరికాయలను కొట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. డిపాజిట్లు కోల్పోయిన వారు కొబ్బరికాయలు కొడుతుంటే నోరు మెదపడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ 17సీట్లు గెలవడం ఖాయమని, దేశవ్యాప్తంగా 400 సీట్లతో మోదీ హ్యాట్రిక్ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఆయనవెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి, నాయకులు సింగం సత్తయ్య, సురేశ్‌గౌడ్, నందన్‌గౌడ్, వెంకటరమణ, కప్పర ప్రసాద్, గురువారెడ్డి, ఎల్కంటి సురేశ్, మహేశ్, దేవులపల్లి మనోహర్ యాదవ్, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌ను దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు పరామర్శించారు.

పాఠశాలల్లో 'అమ్మ' పాలన

● ప్రభుత్వ బడుల్లో ఆదర్శ కమిటీలు ● ఎస్ఎంసీల స్థానంలో ఏర్పాటు
● పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వ నిర్ణయం ● కసరత్తు చేపట్టిన జిల్లా అధికారులు

కొండపాక, మార్చి 20: ఇకపై ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత మహిళా స్వయం సహాయక సంఘాలదే. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం పాఠశాలల్లో కమిటీల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు. గతంలో ఉన్న ఎస్ఎంసీ కమిటీల స్థానంలోనే ఇవి పనిచేస్తాయి. ఈ కమిటీల్లో మహిళా స్వయం సహాయక సంఘాల సేవల్ని ఉపయోగించుకోనున్నారు.

కమిటీల ఏర్పాటు ఇలా

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను పాఠశాల స్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి ఏర్పాటు చేస్తారు. గ్రామ సంస్థ లేదా ఏరియా స్థాయి సమాఖ్య అధ్యక్షురాలు కమిటీకి అధ్యక్షురాలిగా ఉంటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. చైర్‌పర్సన్, కన్వీనర్ కలిసి సభ్యులను ఎన్నుకుంటారు. ప్రతీ తరగతికి ముగ్గురు మహిళా సభ్యులను ఎన్నుకోవాలి. వారు కచ్చితంగా స్వయం సహాయక సంఘాల సభ్యులై ఉండాలి. ఈ ముగ్గురు సభ్యుల్లో కనీసం ఒకరు ఎస్సీ లేదా ఎస్టీ అయి ఉండాలి. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో 15 మంది చొప్పున సభ్యులుంటారు. ప్రాథమికోన్నత పాఠశాలలో 21 మంది సభ్యులుంటారు. ఒకవేళ గ్రామంలో ఇద్దరు వీవోలు ఉండి, పాఠశాల ఒక్కటే ఉంటే వారిలో ఒక్కొకరు ఒక్కో ఏడాది చైర్‌పర్సన్‌గా ఉంటారు. గ్రామంలో ఒక్కరే వీవో ఉండి పాఠశాలలు ఎక్కువగా ఉంటే అన్ని పాఠశాలలకు చైర్‌పర్సన్‌గా ఉంటారు.

అమ్మ ఆదర్శ కమిటీల బాధ్యతలు

ప్రాథమిక మౌలిక సదుపాయాలను కల్పించడం
బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణం
తాగునీటి సౌకర్యాలు కల్పించడం
చిన్న, పెద్ద మరమ్మతు పనులను చేపట్టడం
తరగతి గదుల విద్యుదీకరణ
పాఠశాల ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ
విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు
విద్యార్థులకు యూనిఫాంలను కుట్టడం

కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పేరున బ్యాంక్ అకౌంట్ తీసిన తర్వాత ప్రభుత్వం అందులో నిధులను జమ చేస్తుంది. పాఠశాలలకు కేటాయించిన నిధుల్లో రూ.25 వేల వరకు కమిటీ ఖర్చు చేయవచ్చు. రూ.లక్ష వరకు ఎంపీడీవోలు, రూ.లక్షకు పైన పనుల కోసం కలెక్టర్ అనుమతి అవసరం.



ప్రారంభమైన కసరత్తు

సిద్దిపేట జిల్లా పరిధిలో 976 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 636 ప్రాథమిక పాఠశాలలు, 113 ప్రాథమికోన్నత పాఠశాలలు, 227 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో కమిటీలు ఏర్పాటుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు మండల స్థాయిలో మహిళా సంఘాలతో సమావేశాలు పూర్తయ్యాయి. పాఠశాల స్థాయిలో కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.


మల్లన్న ఆలయంలో ఒకరిపై మరొకరు దాడి చేసుకుంటున్న ఒగ్గుపూజారులు

మల్లన్నగుట్టలో ఒగ్గు పూజారుల మధ్య ఘర్షణ

● కర్రలు, రాళ్లతో కొట్టుకున్న ఇరువర్గాలు ● పలువురికి గాయాలు
● రేకులకుంట మల్లన్న ఆలయం వద్ద ఉద్రిక్తత


గాయాలై పడి ఉన్న ఒగ్గుపూజారులు

దుబ్బాక, మార్చి20 : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని రేకులకుంట మల్లన్నగుట్ట ఆలయంలో ఒగ్గుపూజారుల నియామకంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న వివాదం బుధవారం ఘర్షణకు దారితీసింది. వివరాల్లోకి వెళితే.. రేకులకుంట మల్లన్న ఆలయంలో 65 మంది ఒగ్గు పూజారులు పనిచేస్తున్నారు. కొన్నాళ్లుగా వీరితో పాటు మరో 80మంది తమకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని మల్లయపల్లి, రాజక్కపేట, దుబ్బాక, దూమాల నుంచి ఒగ్గు పూజారులుగా పని చేస్తున్నారు. తమకు కూడా హక్కు ఉంటుందని కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన ఒగ్గు పూజారులు 2011 నుంచి డిమాండ్ చేస్తున్నారు. అయితే, వారం రోజుల దేవాదాయ శాఖ కమ్మర్‌పల్లికి చెందిన ఒగ్గు పూజారులకు హక్కు కల్పిస్తూ, గుర్తింపు కార్డులను జారీ చేసింది. దీంతో వారం రోజుల నుంచి ఆలయం వద్ద ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొన్నది. మాటామాటా పెరిగి బుధవారం ఒక్కసారిగా రాళ్లవర్షం కురిపించుకున్నారు. కర్రలతో ఒకరిపై మరొకరు దాడుల చేసుకున్నారు. భక్తుల రద్దీ ఉండటంతో ఎవరు, ఎవరిమీద దాడి చేస్తున్నారనేది అర్థంకానీ పరిస్థితి నెలకొన్నది. విషయం తెలుసుకున్న పోలీసులు దుబ్బాక ఎస్‌ఐ గంగారాం ఆధ్వర్యంలో అక్కడికి చేరుకున్నారు. గాయాలపాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. రాత్రి వరకు పోలీసులు ఇంకా కేసు నమోదు చేయలేదు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

రేపే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం

21-03-2024న "రజాకార్" చిత్రం విజయోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ సిటీ లక్ష్మీ థియేటర్ ఉదయం 11:00లకు, ఖమ్మం సిటీ ఆదిత్య థియేటర్‌కి సాయంత్రం 06:00లకు ఈ చిత్ర నటీ నటులు అనసూయ గారు, ఇంద్రజ గారు, రాజ్ అర్జున్, బలగం సహదేవ్ తదితరులు మరియు చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి గారు దర్శకుడు యాట సత్యనారాయణ గారు, కెమెరామెన్ రమేష్ రెడ్డి గారు, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో మరియు చిత్ర బృందం విచ్చేయుచున్నారు




సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

BHUVANESHWARI PICTURES

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00
సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

VAISHNAVI ARTS 8801447725

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45PM
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

TIGER HILLS PRODUCATION 9989522999

రేపే బ్రహ్మాండమైన విడుదల



DISTRIBUTION BY PVR INOX PICTURES

ఆర్థరైటిస్‌కు రోబోటిక్ చికిత్స

సిద్దిపేట అర్బన్, మార్చి 20 : కీళ్ల నొప్పులు, మోకాళ్ల అరుగుదల, జాయింట్ పెయిన్ తదితర ఆర్థరైటిస్ వ్యాధులకు సంబంధించి రోబోతో ఆపరేషన్‌తో పాటు ఫిజియోథెరపి చికిత్స అందిస్తున్నామని యశోద హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలామంది ఆర్థరైటిస్ సమస్యతో బాధపడుతూ ఆపరేషన్ అంటే భయానికి గురవుతున్నారని, రోబోటిక్ ఆపరేషన్ ద్వారా ఎలాంటి భయం లేకుండా సులువైన చికిత్స అందించొచ్చని ఆయన తెలిపారు. ఆర్థరైటిస్ సమస్య రాగానే ఆపరేషన్ అవసరం ఉండకపోవచ్చని కొన్ని రకాల ఫిజియోథెరపీ వ్యాయామాల ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. విపరీతమైన కీళ్ల నొప్పులు ఉంటే ఆపరేషన్ తప్పదని, అటువంటి వారికి రోబోటిక్ ద్వారా ఫిజియోథెరపితో పాటు ఎలాంటి ఇబ్బందులు లేని ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఆపరేషన్ చేసుకున్న పేషెంట్ నాలుగు గంటల సమయం తర్వాత నడక ప్రారంభించవచ్చని ఆయన వివరించారు. హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో రోబోటిక్ చికిత్స అందిస్తున్నామని తెలియజేశారు. అలాగే, ప్రతీ నెల మూడో మంగళవారం కరీంనగర్‌లో కూడా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ చికిత్స త్వరలో ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు కూడా రోబోటిక్ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రోబోటిక్ ఆపరేషన్ ద్వారా చికిత్స పొందిన వారు సమావేశంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. సమావేశంలో యశోద ఆసుపత్రి సిబ్బందితోపాటు చికిత్స పొందిన వారు పాల్గొన్నారు.


రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 11.15am

కళారత్న మూవీస్ 7815971127 / 9848028739

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 11.15am
INOX జీవీకే - మదీనగూడ 1.30pm
INOX వెల్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

NTR CINEMAS 9030161717

అసైన్డ్ భూమిలో

మట్టి రవాణాను అడ్డుకున్న పోలీసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మట్టి రవాణా నిలిచిపోవడంతో ఆగిన టిప్పర్లు

కొల్చారం, మార్చి 20 : ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'అసైన్డ్ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు' వార్తకు అధికారులు స్పందించారు. కొల్చారం మండలం దేవుని వెంకటాపూర్‌లోని అసైన్డ్ భూమిలో నుంచి మట్టి తవ్వకాలను చేపట్టి టిప్పర్ల ద్వారా తరలించడాన్ని బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిలిపివేయించారు. పోలీసుల ఆదేశాలతో టిప్పర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

ప్రేమ విఫలమైందని ఆత్మహత్యయత్నం..

చికిత్సపొందుతు యువకుడి మృతి

హుస్నాబాద్‌రూరల్, మార్చి 20 : ప్రేమ విఫలమైందని ఆత్మహత్యయత్నం చేసిన ఓ యువకుడు చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం మృతిచెందిన సంఘటన హుస్నాబాద్ మండల పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామానికి చెందిన అల్లెపు శివ అలియాస్ రుద్రయ్య(20) కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘనపురం గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించాడు. పెళ్లి చేసుకుందామని అమ్మాయిని తీసుకుని తన ఇంటికి వచ్చాడు. అమ్మాయి తల్లితండ్రులు పెళ్లికి నిరాకరించారు. మేజర్ అయిన తర్వాత పెళ్లి చేస్తామని అమ్మాయిని తీసుకెళ్లారు. ఆ తర్వాత అమ్మాయి జోలికి వస్తే వారి చంపేస్తామని కుటుంబసభ్యులు రుద్రయ్యను బెదిరించారు. ప్రేమ విఫలమైందని మనస్థాపం చెందిన రుద్రయ్య ఈనెల 4న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. రుద్రయ్య తల్లి తండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిద్దిపేటలో రజాకార్ చిత్ర బృందం సందడి

సిద్దిపేట క్రైం, మార్చి 20 : సిద్దిపేట పట్టణంలో బుధవారం రజాకర్ చిత్ర బృందం సందడి చేశారు. ముందుగా పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిత్రం ప్రదర్శింపబడుతున్న శ్రీనివాస థియేటర్‌లో చిత్ర బృందం ప్రేక్షకులను పలకరించింది. ఈ సందర్భంగా దర్శకుడు యాటా సత్యనారాయణ మాట్లాడుతూ ఇది మన చరిత్ర, మన పూర్వీకుల చరిత్ర అని, దీనిని అందరూ ఆదరించాలని కోరారు. అనంతరం చాకలి ఐలమ్మ పాత్రలో నటించిన నటి ఇంద్రజ మాట్లాడుతూ చిత్రాన్ని చూసి మన పోరాట చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ చిత్రాన్ని 200 రోజులు ఆదరించాలని కోరారు.





చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలదండ వేస్తున్న నటి ఇంద్రజ, శ్రీనివాస థియేటర్‌లో రజాకార్ చిత్ర బృందం



కొమురవెల్లిలో పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న మల్లన్న ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్

సనాతన ధర్మాన్ని కాపాడాలి

- గోరక్షణకు నడుం బిగించాలి
- సద్గురు మహాదేవ్ స్వామి
- కొమురవెల్లికి చేరిన మహా పాదయాత్ర

కొమురవెల్లి/చేర్యాల, మార్చి 20 : సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని సద్గురు మహాదేవ్ స్వామిజీ ప్రబోధించారు. జగద్గురు రేణుకాచార్య జయంతిని పురస్కరించుకుని సద్గురు మహాదేవ్ స్వామీజీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుడిమెట్ గ్రామం నుంచి యాదాద్రి-భువనగిరి జిల్లా కొలనుపాకలోని సోమేశ్వరాలయం వరకు 2 వేల మంది భక్తులతో చేపట్టిన మహాపాదయాత్ర బుధవారం కొమురవెల్లి, చేర్యాల మండలాలకు చేరుకున్నది. ఈ సందర్భంగా కొమురవెల్లిలోని టీటీడీ కల్యాణ మండపంలో లింగాయత్ సమాజం మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ అధ్యక్షతన ధర్మసభను ఏర్పాటు చేశారు. సద్గురు మహాదేవ్ స్వామిజీ మాట్లాడుతూ దేశంలో పుట్టిన ప్రతీ హిందువు దైవాన్ని పూజించాలని, ధర్మాన్ని కాపాడాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఆరాధించాలని సూచించారు. గోరక్షణకు నడుంబిగించాలన్నారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ అన్ని కులాలను ఆదరించే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో లింగాయత్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని, లింగ బలిజ సమాజాన్ని బీసీలలో చేర్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తుచేశారు. స్వామీ ప్రబోధించిన ప్రతి అంశాన్నీ పరిగణలోకి తీసుకుని హిందూ ధర్మం వ్యాప్తికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు శివప్ప, మల్లన్న ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, రాష్ట్ర లింగాయత్ సమన్వయ సమితి ఉపాధ్యక్షుడు బర్మని మల్లికార్జున్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సూరం కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు. చేర్యాలకు చేరుకున్న పాదయాత్రకు వీరశైవ లింగాయత్ సమాజం మండల ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందిన భక్తులు పాల్గొనగా, పట్టణ ప్రధాన రహదారి గుండా శివనామస్మరణతో పాదయాత్రను కొనసాగించారు.

లక్ష్మీనృసింహుడి కల్యాణోత్సవానికి

పట్టువస్త్రాల తయారీ ప్రారంభం

వర్గల్, మార్చి 20 : వర్గల్ మండలం నాచారం నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 31న స్వామి వారి తిరు కల్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వస్త్రాలను సమర్పించుటకు నాచగిరి క్షేత్రం వద్ద బుధవారం పట్టువస్త్రాల తయారీని ప్రారంభించారు. దాత నర్సింగరావు, హైమావతి దంపతుల సహకారంతో అఖిల భారత పద్మశాలి కళావైదిక సంఘం హైదరాబాద్ వారు చేనేత మగ్గం ద్వారా పట్టువస్త్రాలను తయారు చేస్తున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ మగ్గం నేస్తూ వస్త్రాల తయారీని ప్రారంభించారు.



మగ్గం నేస్తున్న కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ

ఆలయాభివృద్ధికి సహకారం అందిస్తా..

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- అల్లాదుర్గం వెంకటేశ్వరాలయంలో అట్టహాసంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

అల్లాదుర్గం, మార్చి 20 : ప్రసిద్ధి చెందిన, చారిత్రాత్మకమైన అల్లాదుర్గంలోని వెంకటేశ్వర ఆలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర ఆలయాభివృద్ధికి భక్తులు ముందుకు రావడం ఎంతో హర్షణీయమన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రముఖ పురోహితుడు శిలంకోట ప్రవీణ్‌శర్మ నేతృత్వంలో తెల్లవారుజాము నుంచే విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సుప్రభాత సేవ మూల విధి, రక్షాబంధనం, అఖండ దీపస్థాపన, ఆచార్యాది, రుత్విక్ వరుణం, అంకురారోపణం, యాగశాల ప్రవేశం, కుండ సంస్కారం, అగ్ని మదన పూర్వక అగ్ని ప్రతిష్ఠ తదితర పూజలను చేశారు. ఉత్సవాలను తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ మంత్రి దామోదర్‌ను సత్కరించారు.



అల్లాదుర్గం వెంకటేశ్వర ఆలయంలోని యాగశాలలో పూజలు చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

లింగాయత్ సమాజం రాష్ట్ర అధ్యక్షుడు పి.సంగమేశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేషారెడ్డి, ఎంపీపీ అనీల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మా ప్లాట్లను ముంచేశారు

- నీటిపారుదల శాఖ అధికారులే అమీన్‌పూర్ పెద్దచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని పెంచారు
- దిగువకు నీరు వెళ్లే తూములు తెరవాలి
- సీఎం రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలి
- అమీన్‌పూర్ పెద్దచెరువు ముంపు బాధితుల జేఏసీ విజ్ఞప్తి

పంజాగుట్ట, మార్చి20 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ గ్రామంలోని పెద్దచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని నీటిపారుదల శాఖ అధికారులు పెంచి తమ ప్లాట్లను ముంపునకు గురిచేశారని అమీన్‌పూర్ పెద్దచెరువు ముంపు బాధితుల జేఏసీ ఆరోపించింది. చెరువుకు దిగువన నీరు వెళ్లే తూములు తెరవాలని వారు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ సభ్యులతో కలిసి చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ అమీన్‌పూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 193 నుంచి 200 వరకు, 202, 205, 215, 230, 323తో పాటు పలు నంబర్లలోని భూమిలో 30 సంవత్సరాల క్రితం 20కిపైగా లేఅవుట్లు వేయగా పైసాపైసా కూడబెట్టి ఐదు వేలమందిమి కొనుగోలు చేశామన్నారు. పంచాయతీ, హుడా, హెచ్‌ఎండీఏ, తదితర విభాగాల అనుమతులు కూడా ఉన్నాయన్నారు. పక్కనే 93.5 ఎకరాల్లో పెద్దచెరువు ఉండగా, నీటిపారుదల శాఖ అధికారులు కుట్ర పూరితంగా చెరువుపై భాగంలో ఉన్న కొత్త చెరువుతో అనుసంధానం చేస్తూ కొత్తగా ఎఫ్‌టీఎల్ సృష్టించడంతో తమ ప్లాట్లు మునిగిపోయాయన్నారు. దీంతో చెరువు విస్తీర్ణం 450 ఎకరాలకు పెరిగిందన్నారు. చెరువుకు దిగువన ఉన్న రెండు తూముల నుంచి నీరు వెళ్లకుండా మూసి వేయడంతో ఎగువ నుంచి వచ్చే పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు, వర్షపు నీటితో తమ ప్లాట్లు నిండిపోయాయన్నారు.



సమావేశంలో పాల్గొన్న ముంపు బాధితుల జేఏసీ ప్రతినిధులు

నాలుగు సంవత్సరాల నుంచి తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. తాము కొనుగోలు చేసినవన్నీ పట్టా భూములలోని వేనన్నారు.ఇటీవల కాలంలో స్థలాల రేట్లు పెరుగుతుండడంతో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల కళ్లు తమ ప్లాట్లపై పడిందని, అధికారులతో కుమ్మక్కై తమ ప్లాట్లను చెరువులో ముంచారన్నారు. తాము తక్కువ ధరకే వాటిని విక్రయిస్తే కొనుగోలు చేయాలని చూస్తున్నారన్నారన్నారు. అధికారులు కూడా వారు చెప్పినట్టే చేస్తుండడంతో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొంత మంది ఇళ్లు నిర్మించుకుంటున్నారని, కొన్ని పూర్తయ్యే దశలో ఉండగా మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు ఆ ఇళ్ల వద్దకు వెళ్లనివ్వడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. గత నెల ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఈ సమావేశంలో జేఏసీ వైస్ చైర్మన్ వీఎస్ఆర్ బ్రహ్మానందరావు, కోశాధికారి టి.వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు పి.విజయ్‌కుమార్‌రెడ్డి, డి.నర్సింగరావు, ఏ.శేషాతల్పసాయి, కాసోజు నవనీత, ప్లాట్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి

- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్



చిన్నశంకరంపేటలో చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీ పరిశీలిస్తున్న కలెక్టర్

చిన్నశంకరంపేట/రామాయంపేట, మార్చి 20: ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని ఎన్నికల అధికారి, మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం చిన్నశంకరంపేట శివారు మెదక్ - చేగుంట రహదారిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన సందర్శించి వాహన తనిఖీల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ చెక్‌పోస్టు వద్ద వాహనాలను తప్పనిసరి ఎస్ఎస్‌టీంలు తనిఖీ చేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన టీం అధికారులు మెరుగైన పనితీరును కనబర్చాలని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద భారీ బందోబస్తుతో పాటు నిఘా నేత్రాలు కట్టుదిట్టంగా 24 గంటలు పనిచేస్తాయన్నారు. అనంతరం ఎస్ఎస్‌టీంలకు పలు సూచనలు, సలహాలు చేశారు. రామాయంపేట మండలంలోని అక్కన్నపేట చెక్‌పోస్టు వద్ద కలెక్టర్ తనిఖీలను పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో రమాదేవి, సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ

జహీరాబాద్, మార్చి 20 : జహీరాబాద్ నియోజకవర్గంలోని మనియార్‌పల్లి, సిద్దాపూర్ తాండ, చిరాగ్‌పల్లి, గౌసాబాద్, మల్గి, హుసెళ్లీ తదితర ప్రాంతాల్లో సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ప్రతీరోజు తనఖీలు చేపడుతున్నారు. బుధవారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు న్యాల్‌కల్ మండలంలో జరిగే కార్యక్రమాలకు తన వాహనంలో వెళ్తుండగా బీదర్ చౌరస్తా, గంగ్వార్ చౌరస్తాల వద్ద పోలీసులు కారును ఆపి తనిఖీ చేశారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి


గొర్ల కాపరి మృతి

టేక్మాల్, మార్చి20 : ఓ గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని బొడ్మాట్‌పల్లిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామాయంపేట మండలం తునిగండ్ల గ్రామానికి చెందిన జంగంపల్లి రాములు(55) మండలంలోని ఆయా గ్రామాల్లో తిరుగుతూ గొర్లను మేపుతున్నాడు. గొర్లకు నీళ్ల తాగేంచేందుకు బొడ్మాట్‌పల్లి చెరువుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో మృతిదేహని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏఎస్‌ఐ తుక్కయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చండూరులో మరొకరు..

చిలప్‌చేడ్, మార్చి20: చెరువులో పడి ఒకరు మృతి చెందిన సంఘటన చండూర్‌లో బుధవారం చోటు చేసుకున్నది. మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రామరాయని మహిపాల్ రెడ్డి(43) మంగళవారం ఉదయం ఇంట్లో నుంచి పొలానికి వెళ్లి ఎంత సేపటికి రాలేదు. గ్రామస్థుల సహకారంతో వెతుకుతుండగా గ్రామ శివారులో మహిపాల్‌రెడ్డి టవల్ కనిపించడంతో చెరువులో వెతకగా మృతదేహం లభించింది. భార్య స్వప్న ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.









'అకాల' పరిహారం వెంటనే చెల్లించాలి


చిన్నకోడూరు: చంద్లాపూర్‌లో నేలకొరిగిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న అధికారులు, ఎంపీపీ


బెజ్జంకి మండలంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు


సిద్దిపేటలో వర్షానికి పాక్షికంగా ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తున్న రాజనర్సు, కమిషనర్ ప్రసన్నరాణి


గజ్వేల్‌లోని వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయంలో వినతీపత్రాన్ని అందజేస్తున్న డీబీఎఫ్ నాయకులు

అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్లతో జిల్లావ్యాప్తంగా జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు బుధవారం అధికారులు, నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకులు రైతులకు భరోసానివ్వగా, పంట నష్ట పరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించి బాధిత రైతులను ఆదుకోవాలని విపక్షాల నాయకులు డిమాండ్ చేశారు.

చిన్నకోడూరు, మార్చి 20: అకాల వర్షంతో మండలంలోని చంద్లాపూర్, పెద్దకోడూరు, చౌడారం, చిన్నకోడూరు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను బుధవారం డీఏవో శివ ప్రసాద్, డీహెచ్ఎస్‌వో సువర్ణ, ఏడీఏ పద్మ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక అంచనా ప్రకారం వరి పంట 433 ఎకరాల్లో, మొక్కజొన్న 85 ఎకరాల్లో, పొద్దుతిరుగుడు 26 ఎకరాల్లో దెబ్బతిన్నదని ఏవో జయంత్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఇబ్రహీంనగర్, చంద్లాపూర్, చౌడారం గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను, చిన్నకోడూరులో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ బుధవారం పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని పరిశీలించిన వారిలో తహసీల్దార్ జయలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

● **బెజ్జంకి:** మండలంలోని లక్ష్మీపూర్, వడ్లూరు, బేగంపేట, గూడెం, దాచారం, రేగులపల్లిలో దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా మొక్కజొన్న 1,050 ఎకరాలు, పొద్దు తిరుగుడు 42 ఎకరాలు, వరి 50 ఎకరాల్లో దెబ్బతిన్నాయని ప్రాథమిక అంచనా రూపొందించి నివేదికను ఉన్నతాధికారులకు పంపించామని ఏవో సంతోష్ తెలిపారు. అలాగే మండలంలో దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరిశీలించి రైతులు అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.

'రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం'

సిద్దిపేట టౌన్, మార్చి 20: వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులు అధైర్య పడకుండా ఉండాలని, బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ భరోసానిచ్చారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఇమాంబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పలువురు రైతుల పంట పొలాలు, పాక్షికంగా ధ్వంసమైన ఇళ్లను పరిశీలించారు. నివేదికను మంత్రులు, సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రతీ రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని హామీనిచ్చారు. ఆయన వెంట కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నాయిని నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు ఉన్నారు. కాగా పంట, ఇళ్లు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలో అకాల వర్షానికి నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, కూలిపోయిన గృహ సముదాయాలను మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, తహసీల్దార్ సలీమ్ మియాతో కలిసి పరిశీలించారు. పట్టణంలోని లింగారెడ్డిపల్లి, ఇమాంబాద్, కరీంనగర్ రోడ్డు, వేములవాడ కమాన్ నుంచి సిరిసిల్ల రోడ్డు, నాసర్‌పుర, బారఇమామ్, రంగాధంపల్లి, మెదక్ రోడ్డు, హైదరాబాద్ రోడ్లలో పర్యటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం: నర్సారెడ్డి

గజ్వేల్, మార్చి 20: సిద్దిపేట జిల్లాలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంట నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారని నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించిన వెంటనే బాధిత రైతులకు తగిన న్యాయం చేస్తామన్నారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

గజ్వేల్/గజ్వేల్‌టౌన్, మార్చి 20: వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయంలో ఆత్మ గజ్వేల్ డివిజన్ మేనేజర్ మౌనికకు ఈ మేరకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మండలం కొల్గూరులో వడగండ్ల వర్షం కారణంగా చెట్టు విరిగి తలపై పడి మృతిచెందిన వెంకటేశ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఇళ్లను కోల్పోయిన ప్రజలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

గేట్‌వాల్ గుంతలో పడి వ్యక్తి మృతి


శంకరయ్య మృతదేహం

దుబ్బాక రూరల్, మార్చి 20: దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామపంచాయతీ కార్మికుడు ప్రమాదవశాత్తు నీటిగుంతలో పడి మృతిచెందాడు. గ్రామానికి చెందిన ఎంకంగారి శంకరయ్య(61) అనే వృద్ధుడు గ్రామపంచాయతీ నీటిసప్లయ్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఆయనకు భార్య కనకవ్వ, ఒక కుమారుడు నర్సింహులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. కుమారుడు నర్సింహులు మిషన్ భగీరథలో పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి గ్రామంలో నీటిసరఫరా చేసేందుకు గేట్‌వాల్ వద్దకు వెళ్లిన శంకరయ్య ప్రమాదవశాత్తు ఆ గుంతలో పడి మృతి చెందాడు. తండ్రి రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుమారుడు నర్సింహులు వెళ్లగా గేట్‌వాల్ గుంతలో పడి ఉన్నాడు. వెంటనే సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దుబ్బాక ఎస్ఐ గంగారాం కేసు దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

కొండపాక, మార్చి 20: మండలంలోని బందారం గ్రామంలో ఓ పాడి ఆవు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. గ్రామంలో మరుమాముల రామచంద్రంకు చెందిన ఆవును మేత కోసం వ్యవసాయ పొలం వద్దకు తీసుకెళ్లగా, ప్రమాదవశాత్తు అక్కడే ట్రాన్స్‌ఫార్మర్ గద్దె వద్ద ఉన్న విద్యుత్ వైరుకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన ఆవు విలువ సుమారు రూ.50 వేలవరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

బెల్ట్ షాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి


అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని సీజ్ చేసిన పోలీసులు

సిద్దిపేట క్రైం, మార్చి 20: సిద్దిపేట పట్టణం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్‌లో గల ఓ ఇంట్లో ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న బెల్ట్‌షాప్‌పై టాస్క్ ఫోర్స్ పోలీసులు, వన్‌టౌన్ పోలీసులు బుధవారం దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక శాంతినగర్‌లో వంగ ఐలేష్ తన ఇంట్లో ఎలంటి అనుమతులు లేకుండా అక్రమంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్నాడని పోలీసులకు సమాచారమందింది. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, వన్‌టౌన్ పోలీసులు దాడి చేసి బీరు బాటిళ్లు, విస్కీ బాటిళ్లు కలిపి మొత్తం 33.10 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

పేకాట స్థావరంపై దాడి.. కేసు నమోదు

చేర్యాల, మార్చి 20: మండలంలోని చుంచనకోట గ్రామశివారులో పేకాట స్థావరంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడులు చేపట్టారు. బొడిగం నర్సారెడ్డి మామిడితోటలో మేడ్చల్‌కు చెందిన ఇరుకుల నారాయణ, హైదరాబాద్ అన్నానగర్‌కు చెందిన అనికె శ్రీకాంత్, హైదరాబాద్‌కు చెందిన గొల్ల శ్రీనివాస్‌యాదవ్, జన్న శివకుమార్ తదితరులు పేకాడుతుండగా సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, చేర్యాల పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. వీరిలో నారాయణ, శ్రీకాంత్ పట్టుబడగా, శ్రీనివాస్‌యాదవ్, శివకుమార్ పరారయ్యారు. ఘటనాస్థలంలో లభించిన రూ.31,410నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, కారు, కాయిన్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇసుక అక్రమ రవాణాపై దాడులు

కొండపాక, మార్చి 20: ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఓవర్ లోడ్‌తో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడి చేసి బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా అధికలోడుతో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా కొండపాక మండలం దుద్దెడ శివారులో టిప్పర్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులతో పాటు త్రీ టౌన్ పోలీసులు పట్టుకున్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు

హుస్నాబాద్‌రూరల్, మార్చి 20: ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జాచేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ తహసీల్దార్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పందిల్ల బాగులో ఎలాంటి అనుమతులు లేకుండా భూమిని కబ్జాచేయడమే కాకుండా దర్జాగా పైపులైన్ వేసిన పోలు కొంరయ్య పై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అక్రమంగా వేసిన పైపులైన్‌ను, సాగు కోసం వాగులో తయారు చేసిన మడులను తొలగించినట్లు తెలిపారు. తహసీల్దార్ వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

సింగాటంలో ఫైలేరియా రెండో విడత సర్వే

గజ్వేల్, మార్చి 20: మండలంలోని సింగాటం గ్రామంలో ఫైలేరియా సీజనల్ సర్వే రెండో విడతను మంగళవారం అర్ధరాత్రి వరకు చేపట్టారు. ప్రీటాస్ మైక్రో ఫైలేరియా సీజనల్ సర్వే ఇంటింటికీ తిరిగి ఫైలేరియా సీజనల్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా బ్లడ్ శాంపిల్స్ సేకరించారు. వైద్య సిబ్బంది డి.వాసుదేవ్ మాట్లాడుతూ దోమలతో ఫైలేరియా, మలేరియా, డెంగ్యూ, చికన్‌గున్యా లాంటి వ్యాధులు సంక్రమిస్తాయని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వారితో హెల్త్ అసిస్టెంట్ రమేశ్, ఆశావర్కర్ సంధ్యారాణి, కుమార్ తదితరులున్నారు.

నాబార్డ్ సేవలు అభినందనీయం

● పీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య

జగదేవ్‌పూర్, మార్చి 20: నాబార్డ్ కృషితో నాలుగు గ్రామాల రైతులు వాటర్ షెడ్ పథకం ద్వారా అభివృద్ధి చెందారని, నాబార్డ్ సేవలు అభినందనీయమని పీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గల పీస్ కార్యాలయంలో నాబార్డ్ గోద్రేజ్ వారి ఆధ్వర్యంలో మాందాపూర్, పలుగుగడ్డ, మునిగడప, గొల్లపల్లి గ్రామాల్లో చేపట్టిన వాటర్‌షెడ్ ప్రాజెక్టు కమిటీ సభ్యులు రైతులతో ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీస్ డైరెక్టర్ నిమ్మయ్య, నాబార్డ్ ప్రతినిధి సెసిల్ తిమేతి మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా పలు గ్రామాల్లో చేపట్టిన వాటర్‌షెడ్ ప్రాజెక్టులను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందారని తెలిపారు. అనంతరం హాజరైన అతిథులకు వాటర్‌షెడ్ ప్రాజెక్టు కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి బొకేలను అందజేశారు. కార్యక్రమంలో గోద్రేజ్ కంపెనీ ప్రతినిధి డీసీసీబీ బ్యాంకు మేనేజర్ నాగభూషణం, వాటర్ షెడ్యూల్ లక్ష్మి, స్వరూప, పీస్ సిబ్బంది, ప్రాజెక్టు సభ్యులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పౌరులంతా ఆస్తిపన్నులను చెల్లించాలి

గజ్వేల్, మార్చి 20: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పట్టణ పౌరులంతా ఆస్తిపన్నును చెల్లించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య కోరారు. గజ్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వీవో బయోటెక్ పరిశ్రమకు చెందిన ఇంటి పన్ను రూ.7లక్షల 48వేల 234లను కమిషనర్ ఆధ్వర్యంలో వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం మరో పది రోజుల్లో ముగుస్తున్నందున మున్సిపాలిటీకి చెందిన ప్రజలు తప్పనిసరిగా తమ ఆస్తి పన్నులను చెల్లించాలని కోరారు.

గ్రామాలకు రోటరీక్లబ్ సేవలు విస్తరించాలి


మాట్లాడుతున్న రోటరీక్లబ్ ఆఫ్ సెంట్రల్, జిల్లా గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి

మర్కుక్, మార్చి 20: మారుమూల గ్రామాల్లో రోటరీక్లబ్ సేవలు విస్తరించాలని జిల్లా రోటరీక్లబ్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మారుమూల గ్రామాల్లో పాఠశాలల్లో స్థానిక నాయకులతో కలిసి రోటరీ క్లబ్ ద్వారా తాగునీరు, మరుగుదొడ్ల లాంటి చిన్నచిన్న సమస్యలను దాతల సహకారంతో పరిష్కరించి, సామాజిక సేవలు అందించాలని రోటరీక్లబ్ గజ్వేల్ సెంట్రల్ సభ్యులకు ఆయన సూచించారు. రోటరీక్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ అధ్యక్షుడు పండరి గత సంవత్సరం నివేదికను వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ హరిశంకర్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

ములుగు, మార్చి 20: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం ములుగు మండలం జప్తిసింగాయపల్లి గ్రామంలో ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో బీమా పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నర్సింహులు, వెంకటేష్‌తో పాటు ఉపాధి కూలీలు ఉన్నారు.

ఆరు గ్యారంటీ పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం

వర్గల్, మార్చి 20 : ఆరు గ్యారంటీ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వర్గల్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నాగరాజు పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండల కేంద్రలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు దిలీప్‌గౌడ్, కరుణకర్, సద్దాంహుస్సేన్, స్వామిగౌడ్, నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, కిషన్ తదితరులు ఉన్నారు.

సీఎంను కలిసిన గజ్వేల్ కమ్మ సంఘం నాయకులు

గజ్వేల్, మార్చి 20: గజ్వేల్ కమ్మ సంఘ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాజ్యసభ ఎంపీ రేణుకాచౌదరితో కలసి గజ్వేల్ కమ్మ సంఘం నాయకులు వి.వెంకటేశ్వర్‌రావు, మిన్నకంటి ప్రసాద్, కంటు సుబాష్ చంద్రబోస్, కొల్లూరు సత్యంలు కలసి కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వారితో గజ్వేల్ నియోజకవర్గ కమ్మ సంఘం నాయకులు ఉన్నారు.

రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవి రెడ్డి సంఘం నాయకులకు ఇవ్వాలి

కొండపాక, మార్చి 20 : రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ ను రెడ్డి సంఘం నాయకులకు ఇవ్వాలని కొండపాక మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ ప్రకటించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భూ అభివృద్ధి పనుల పరిశీలన

మద్దూరు, మార్చి 20: మద్దూరు మండలం నర్సాయపల్లి, గాగిల్లాపూర్ గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న భూ అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్వహిస్తున్న భూమి చదును పనులను ఎంపీడీవో ఎస్. రాంమోహన్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. అనంతరం నర్సరీలు, డంపింగ్ షెడ్స్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో ఖాజామొయినుద్దీన్, టీఏ మాధవి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సింగరేణి సంస్థ నియామకాల్లో స్థానికతకు ప్రాధాన్యతనివ్వాలి

మద్దూరు, మార్చి 20 : ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన సింగరేణి సంస్థలో నిర్వహించే నియామకాలలో స్థానికతకు ప్రాధాన్యత నివ్వాలని బుధవారం బీఆర్ఎస్ దూళిమిట్ట అధ్యక్షుడు మంద యాదగిరి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చొప్పరి సాగర్, ముక్క కనకయ్యదుబ్బుడు వేణుగోపాల్‌రెడ్డి, బర్మ రాజమల్లయ్య, బండి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల రథోత్సవం


మర్కుక్: పాములపర్తిలో సీతారాముల రథోత్సవంలో భక్తులు


రాయపోల్: వడ్డెపల్లిలో అగ్నిగుండాలు తొక్కుతున్న భక్తులు

మర్కుక్, మార్చి 20: మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో సీతారామాంజనేయస్వామి ఆలయం 15వ వార్షికోత్సవం కనులపండువగా నిర్వహించారు. ప్రతి ఏటా రెండు రోజుల పాటు నిర్వహించే వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం సీతారామ రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో సీతారామ లక్ష్మణులకు విశేష పూజలు వ్రతం, హోమాలు నిర్వహించిన అనంతరం ఆలయ గర్భగుడి నుంచి వేద పండితుల మంత్రాలు, మేళతాళాల మధ్య ఉత్సవ విగ్రహాలను రథం పైకి ఎక్కించారు. రథాన్ని కన్నుల పండువగా గ్రామ పురవీధుల్లో గుండా ఊరేగించారు. జయజయ ధ్వానాల మధ్య సీతారాముల రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. రథోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, మండల బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హన్మంతరావు, గ్రామ మాజీ ఎంపీటీసీ రాజేశం, ఆలయ పూజారులు, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

వడ్డెపల్లిలో ముగిసిన వీరభద్ర స్వామి ఉత్సవాలు

రాయపోల్, మార్చి 20: మండలంలోని వడ్డెపల్లిలో రెండు రోజుల పాటు నిర్వహించిన వీరభద్రస్వామి ఉత్సవాలు రథోత్సవంతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం ఉదయం భక్తులు అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు అగ్నిగుండాలను తొక్కి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు.

బుగ్గ రాజేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ. 2.64 లక్షలు


హుండీ కానుకలను లెక్కిస్తున్న భక్తులు, సిబ్బంది

నారాయణరావుపేట, మార్చి 20: నారాయణరావుపేట మండల కేంద్రంలోని శ్రీపార్వతి బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయం హుండీ ఆదాయం రూ2,64,392 సమకూరినట్లు దేవాదాయశాఖ సిద్దిపేట జిల్లా సూపరింటెండెంట్ రంగరావు వెల్లడించారు. మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పోదిల కిషన్, జూనియర్ అసిస్టెంట్ చందూగౌడ్, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు కోనయ్యగారి ఎల్లయ్య ఆలయ కమిటీ డైరెక్టర్లు సరళ సంతోష్ రెడ్డి, పోతుల శ్రీనివాస్, భాస్కర్, చల్ల సంతోష్ రెడ్డి, దేవరాజు, ఆలయ పూజారి పార్నాంది సీతారామశర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్, బాబేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి


చేర్యాల: ముస్త్యాల గ్రామశివారులోని చెక్‌పోస్ట్ వద్ద వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ శ్రీను

ములుగు, మార్చి 20: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టు వద్ద ప్రతీ వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం ములుగు మండలం వంటిమామిడి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా సరిహద్దు వంటిమామిడి వద్ద చెక్‌పోస్టుల వాహనాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, 24గంటలు విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి తెలిపారు. సీఐ వెంట ఏఎస్ఐ అండాలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

● **చేర్యాల:** మండలంలోని ముస్త్యాల శివారులో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టును బుధవారం చేర్యాల సీఐ శ్రీను పరిశీలించారు. ఈ సందర్భంగా జనగామ-సిద్దిపేట జాతీయరహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టల వద్ద సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. వెంట ఎస్ఐ దామోదర్ ఉన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి


సీహెచ్ విద్యాసాగర్, సిద్దిపేట త్రీ టౌన్ సీఐ

కొండపాక, మార్చి 20: శాంతియుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి అందరూ సహకరించాలని సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీ వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందన్నారు. అప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఎలాంటి ధర్నాలు, నిరసనలు తెలుపరాదన్నారు. సెక్షన్ 144, 188 అమల్లో ఉంటుందని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పన్నారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే పోస్టులను పెట్టకూడదని సూచించారు. ప్రచారానికే సోషల్ మీడియాను పరిమితం చేసుకోవాలన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

మర్కుక్, మార్చి 20: ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటుహక్కు వజ్రాయుధమని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తున్నామని మర్కుక్ ఎస్ఐ మధుకర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పాములపర్తి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామస్థులకు సైబర్ నేరాల ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్‌ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అందుకు విరుద్ధంగా అల్లర్లు, గొడవలకు పాల్పడితే వెంటనే ఆయా గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఫొటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని, ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, మండల టీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయండి

ధూళిమిట్ట, మార్చి 20: మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని చేర్యాల సీఐ ఎల్ శ్రీను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను సామరస్యంగా నిర్వహిద్దాం


మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

దుబ్బాక, మార్చి 20: శాసనసభ ఎన్నికల్లో జరిగినట్లుగానే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా, సామరస్యంగా నిర్వహించాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్, మెదక్ పార్లమెంటు సహాయ రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు. బుధవారం దుబ్బాకలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని పార్టీలు ఈ ఎన్నికల నిర్వాహణను సామరస్యంగా కొనసాగేలా సహకరించాలన్నారు. దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దుబ్బాక సెగ్మెంట్‌లో 253 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలో 1,99,236 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 96,867 మంది పురుషులు కాగా 1,02,369 మంది మహిళలు, 58మంది సర్వీస్ ఓటర్లు, 6మంది ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని ఆమె వివరించారు. సమావేశంలో తహసీల్దార్ వెంకటరెడ్డి, డీటీ సందీప్, ఆర్ఐలు నరేందర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


అటవీ కళాశాలలో కౌన్సిల్ సభ్యులతో సమావేశం


ములుగు, మార్చి 20: అటవీ కళాశాల ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాలలో 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. విద్యకు సంబంధించిన కార్యకలాపాలు పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఆమోదాల గురించి చర్చించారు. సమావేశంలో అన్ని ఎజెండా అంశాలను క్షుణ్ణంగా చర్చించి ఆమోదించారు. సమావేశానికి ఐఎఫ్ఎస్, పీసీసీఎఫ్, ఆర్ఎం డోబ్రియాల్, హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ బి.నీరజ ప్రభాకర్, ఐఎఫ్ఎస్ ప్రియాంక వర్గీస్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మాజీ డైరెక్ రాజేశ్వరరావు, ఐఎఫ్ఎస్ డైరెక్టర్ వెంకటరెడ్డి, ఐఎఫ్ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన హుస్నాబాద్ నియోజకవర్గ ఓటర్లు

● అసెంబ్లీ కంటే 4,563 మంది అధికం

హుస్నాబాద్, మార్చి 20: అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ పార్లమెంట్ ఎన్నికలకు హుస్నాబాద్ నియోజకవర్గంలో 4,563 మంది ఓటర్లు పెరిగారని హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి వెల్లడించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 2,42,177 మంది ఓటర్లుండగా ఇందులో పురుషులు 1,19,757, మహిళలు 1,22,416 మంది, ఇతరులు నలుగురు ఉన్నారని తెలిపారు. అయితే ప్రస్తుతం మొత్తం ఓటర్ల సంఖ్య 2,46,700కు పెరిగింది. ఇందులో పురుషులు 1,21,277 మంది, మహిళలు 1,25,418 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు. గత అసెంబ్లీ కంటే 4,563 మంది ఓటర్లు పెరినట్లు ఆర్డీవో వివరించారు. పెరిగిన ఓటర్లలో పురుషులు 1,520 మంది, మహిళలు 3002 మంది, ఇతరులు ఒకరు ఉన్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అధికారులు ఎన్నికల పనిలో నిమగ్నమయ్యారు.

మహిళలకు, బాలికలకు అండగా భరోసా సెంటర్లు



మాట్లాడుతున్న మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గ

సిద్దిపేట క్రైం, మార్చి 20: మహిళలకు బాలికలకు స్నేహిత భరోసా సెంటర్లు అండగా ఉంటాయని మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గ పేర్కొన్నారు. బుధవారం ఆమె స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్, స్వార్డ్ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న అన్ని డిపార్ట్‌మెంట్లతో కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ స్నేహిత మహిళా సపోర్టు సెంటర్ అధికారులు, సిబ్బంది పూర్తి సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత మహిళా సపోర్టు సెంటర్ సేవలు, ఇన్వెస్టిగేషన్ చేసిన కేసుల గురించి వివరాలను తెలియజేశారు. సమావేశంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, బీఆర్డీ కోఆర్డినేటర్ మమత, జండర్ స్పెషలిస్ట్ లావణ్య, డీసీపీవో రాము, లీగల్ అడ్వకేట్ రియాజుద్దీన్, మహిళా సపోర్టు సెంటర్ కోఆర్డినేటర్ వసంత, వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులు, సిబ్బంది, భరోసా సెంటర్ సిబ్బంది, సిద్దిపేట షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరేందర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

అక్కన్నపేట, మార్చి 20: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, స్వర్గీయ ఎడమల అమరేందర్‌రెడ్డి ఆశయాలను కొనసాగించాలని ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం అక్కన్నపేట మండలం రామవరంలో అమరేందర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లింగాల సాయన్న, నాయకులు ఎడబోయిన మధుసూదన్ రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.